Digital, tmedia.net.in

# టీ-మీడియా

TMEDIA
నిజం మా లక్ష్యం... ప్రజలే మా శక్తి...
11వ వార్షికోత్సవం
2016 - 2026
మీ ఆదరణ... మా ప్రేరణ...
ధన్యవాదాలు!

సంపుటి : 8
సంచిక : 325
పేజీలు : 4
ఆదివారం 28.06.2026

మెయిన్ ఎడిషన్
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## నియంత్రణ రేఖ సమీపంలో పేలుడు.

• **ఒకరు మృతి, నలుగురికి గాయాలు**



**టీ మీడియా ,జూన్ 27 ,శ్రీనగర్:** దేశ సరిహద్దులోని నియంత్రణ రేఖ సమీపంలో పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి మరణించాడు. మరో నలుగురు గాయపడ్డారు. ఈ పేలుడుకు కారణం ఏమిటన్న దానిపై దర్యాప్తు చేస్తున్నారు. జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం గుల్‌మార్గ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లైన్ ఆఫ్ కంట్రోల్ (ఎల్వోసీ) సమీపంలో 'ఆశా పోస్ట్' వద్ద పేలుడు సంభవించింది. ఈ సంఘటనలో ఒక వ్యక్తి మరణించాడు. మరో నలుగురు గాయపడ్డారు.కాగా, మృతుడిని బారాముల్లా జిల్లాలోని చందూసా ప్రాంతానికి చెందిన జాబిర్ అహ్మద్ బజాద్‌గా గుర్తించారు. గాయపడిన నలుగురిని వైద్య చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. పేలుడుకు కారణాలు ఏమిటన్నది తెలుసుకునేందుకు అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు పాత బాంబు షెల్‌ను తాకడం లేదా కదిలించడం వల్ల ఈ పేలుడు సంభవించినట్లు అనుమానిస్తున్నారు. ఆ పేలుడు పదార్థారం ఏమిటన్నది దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నది

# అయోధ్య కానుకల
# దుర్వినియోగ సంచలనం




## దేశవ్యాప్తంగా ఆలయాల్లోని విరాళాలు చోరీ

### -నియామకాల్లో బంధుప్రీతి,భద్రతా లోపాలు

**టీ మీడియా ,జూన్ 27 , ఢిల్లీ బ్యూరో :** అయోధ్య రామాలయంలో రూ.200 కోట్ల విరాళాలు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలు యావత్ దేశాన్ని కుదిపేస్తున్నాయి. ఈ ఘటనలో అయోధ్య పోలీసులు 8 మంది వ్యక్తులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని అరెస్ట్ చేశారు. అనంతరం నిందితులను జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. అయితే ఆలయ విరాళాల దుర్వినియోగం జరగడం ఇదే మొదటిసారా? గతంలో ఎప్పుడైనా గుడుల్లో కానుకలు చోరీ అయ్యాయా? అనే సందేహం చాలా మందిలో వస్తోంది.గతంలో దేశవ్యాప్తంగా అనేక ప్రసిద్ధ ఆలయాల్లో ఇలాంటి విరాళాల చోరీ ఘటనలు జరిగాయి. శిర్డీ సాయిబాబా ఆలయం (మహారాష్ట్ర), పూరీ జగన్నాథ్ ఆలయం (ఒడిశా), ఉజ్జయిని మహాకాళేశ్వర ఆలయం (మధ్యప్రదేశ్), మధురై మీనాక్షి ఆలయం (తమిళనాడు), అనంత పద్మనాభస్వామి ఆలయం (కేరళ)లో కానుకల చోరీలు జరిగాయి. ఈ ఆలయాల్లో విరాళాల చోరీలు ఎలా జరిగాయి? నిందితులు ఎవరు? వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? ఆలయ విరాళాలను లెక్కించేటప్పుడు ఎలాంటి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం పదండి.

**పద్మనాభస్వామి ఆలయం**

దేశంలోని అత్యంత సంపన్న ఆలయాల్లో కేరళలోని పద్మనాభస్వామి ఆలయం ఒకటి. ఈ గుడి నేలమాళిగను 2011లో తెరిచారు. ఆ తర్వాత జరిపిన ఆడిట్ నివేదికలో ఆలయం నుంచి 266 కిలోల బంగారం మాయమైనట్లు తేలింది. అదే విధంగా గతేడాది కేరళలోని శబరిమల అయ్యప్ప దేవాలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గింది. ఈ ఘటన అప్పట్లో సంచలనం రేపింది. వెంటనే ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. సిట్ నివేదిక ఆధారంగా పలువురిని అరెస్ట్ చేసింది.

**శిర్డీ సాయిబాబా ఆలయం**

మహారాష్ట్రలోని శిర్డీ సాయిబాబా ఆలయంలో కూడా విరాళాల చోరీ సంచలనం రేపింది. ఆలయ హుండీలోని విరాళాలను లెక్కించే సమయంలో రూ.1,50,000- రూ.3,25,000 నగదు చోరీకి గురైంది. ఈ ఘటన 2025లో వెలుగులోకి వచ్చింది. ఆలయ ఉద్యోగి ఒకరు కరెన్సీ నోట్ల కట్టలను తన తొడల వద్ద, దుస్తుల లోపల దాచుకోవడం సీసీటీవీ ఫుటేజీలో రికార్డ్? అయ్యింది. నిందితుడిని ట్రస్ట్ అకౌంట్స్ విభాగంలో 30 ఏళ్లుగా పనిచేస్తున్న ప్యూన్ బాలాసాహెబ్ గోండ్‌కర్‌గా గుర్తించారు. అనంతరం అతడిని అరెస్ట్ చేశారు.

**సిద్ధివినాయక ఆలయం**

ముంబయిలోని సిద్ధివినాయక ఆలయంలోని హుండీలోని కానుకలను దొంగిలించిన ఘటన ఈ ఏడాది మార్చిలో వెలుగుచూసింది. ఉద్యోగులు ప్రతిరోజూ హుండీ నుంచి సుమారు రూ.10,000 వరకు దొంగిలిస్తున్నారు. ఉదయం 7 గంటల సమయంలో సాధారణ సీసీటీవీ తనిఖీలో నిందితుడి కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. దీనిపై సమగ్ర విచారణ జరపగా మొత్తం కుట్ర బయటపడింది. ఆలయ సిబ్బంది నెలల తరబడి విరాళాల డబ్బును దొంగిలిస్తూ వచ్చారు. ఈ చోరీకి పాల్పడినవారికి పోలీసులు అరెస్ట్ చేశారు.

**పూరీ జగన్నాథ్ ఆలయం**

పూరీ జగన్నాథ్ ఆలయంలో కూడా హుండీలోని విరాళాల చోరీ జరిగింది. గర్భాలయం సమీపంలో ఉంచిన విరాళాల పెట్టె నుంచి ఒక ఉద్యోగి నగదు దొంగిలించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సదరు ఉద్యోగిని ఆలయ యంత్రాంగం సస్పెండ్ చేసింది. నిందితుడిని ఆలయ కార్యాలయంలో ప్యూన్‌గా పనిచేస్తున్న ఉమా రథ్‌గా గుర్తించారు. మరోవైపు, 2018లో పూరీ జగన్నాథుడి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించకుండా పోవడంతో పెద్ద వివాదం చెలరేగింది. ఈ ఘటన ఒడిశా వ్యాప్తంగా రాజకీయ ప్రకంపనలను సృష్టించింది. తర్వాత డూప్లికేట్ తాళం చెవులు దొరికాయని చెప్పినప్పటికీ ఈ వివాదం చాలా కాలం పాటు కొనసాగింది.

**వేంకటేశ్వర స్వామి ఆలయం**

2024లో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ హుండీ నుంచి డబ్బు చోరీ అయిన ఘటన వెలుగులోకి వచ్చింది. శ్రీవారి హుండీ నుంచి రూ.15వేలు దొంగిలించిన తమిళనాడుకి చెందిన ఓ వ్యక్తిని 2024 నవంబరు 23న పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే కొన్నేళ్ల క్రితం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి ఆలయ పరకామణిలో కానుకల చోరీ కేసు వెలుగులోకి వచ్చింది. కానుకల లెక్కింపు సమయంలో దాదాపు రూ.100 కోట్ల వరకు చోరీ జరిగిందని ఆరోపణలు వచ్చాయి.





### లోపాలు ఎక్కడ జరుగుతున్నాయి?

కానుకల చోరీలు తరచుగా ఒక ప్రణాళికాబద్ధంగా జరుగుతున్నాయి. ఆలయ ఉద్యోగ నియామకాల్లో బంధుప్రీతి, భద్రతాపరమైన భారీ లోపాలు, లెక్కింపు ప్రక్రియలోని లోపాలను చోరీ చేసేవారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారు. విరాళాల డబ్బును లెక్కించే బాధ్యతను తరచుగా ఎస్‌బీఏకి అప్పగిస్తారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని నియమిస్తారు. అయితే కొన్నిసార్లు అవుట్‌సోర్సింగ్ కంపెనీల ఉద్యోగులు కూడా లెక్కింపు ప్రక్రియలో పాల్గొంటారు. వారు కుమ్మక్కు కావడం వల్ల విరాళాల చోరీ జరిగే అవకాశం ఉంది. ఆలయ ప్రాంగణంలో కఠినమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నప్పటికీ ట్రస్ట్ ఉద్యోగులు ప్రాంగణంలో స్వేచ్ఛగా, నిర్భయంగా తిరుగుతుంటారు. వారు ట్రస్ట్ ఉద్యోగులు కావడం వల్ల వారిని తనిఖీ చేయడం లేదా వారి నేపథ్యాన్ని పరిశీలించడం వంటివి పెద్దగా జరిగే అవకాశం లేదు.

## వేల కోట్లు కింది స్థాయి
# ఉద్యోగులే కాజేయగలరా?'

### అయోధ్య విరాళాలపై ప్రియాంక గాంధీ ప్రశ్నలు



**టి-మీడియా, జూలై 27,ఢిల్లీ బ్యూరో :**

అయోధ్య రామాలయంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయంపై ఆందోళనను వ్యక్తం చేస్తూ ప్రశ్నల వర్షం కురిపించారు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ. ఈ వ్యవహారంలో కేవలం కింది స్థాయి ఉద్యోగులు మాత్రమే ఉండే అవకాశం లేదని, పెద్ద వ్యక్తుల ప్రమేయం కూడా ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి, అక్రమాలకు పాల్పడడం చిన్న ఉద్యోగుల వల్లే సాధ్యమవుతుందా అని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.

**'పెద్దల ప్రమేయం ఉందా?'**

"కేవలం కింది స్థాయి ఉద్యోగులు తమంతట తామే సీసీటీవీ కెమెరాలను నిలిపివేసి, వేల కోట్ల రూపాయల విరాళాల్లో అక్రమాలకు పాల్పడగలరా? లేక దీని వెనుక పెద్ద వ్యక్తుల ప్రమేయం కూడా ఉందా?" అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు కాకుండా పారదర్శకంగా విచారణ జరగాలని, ఇందులో ఎవరు ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రామమందిరం కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. భక్తులు పరమ భక్తిశ్రద్ధలతో సమర్పించే విరాళాలను దుర్వినియోగం చేయడం అత్యంత ఆందోళనకరమని అన్నారు. సత్యం, ధర్మానికి ప్రతీక అయిన శ్రీరాముడి పట్ల, ఆయనను విశ్వసించే కోట్లాది మంది భక్తుల పట్ల జరిగిన ఈ మోసం దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆమె వ్యాఖ్యానించారు. విరాళాలను దుర్వినియోగం చేయడం అనేది మత విశ్వాసాన్ని, ధార్మిక భావాలను దెబ్బతీసే అత్యంత తీవ్రమైన చర్య అని పేర్కొన్నారు.

**పెద్దలపై చర్యలు తీసుకోవాలని కేజ్రీవాల్ డిమాండ్**

మరోవైపు ఈ వ్యవహారంపై ఆప్? అధినేత అరవింద్? కేజ్రీవాల్ స్పందించారు. ఈ కేసులో కేవలం చిన్నస్థాయి వ్యక్తులపై చర్యలు తీసుకోవడం సరిపోదని, ఇందులో ప్రమేయం ఉన్న పెద్దలపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

**సిట్ విచారణలో కీలక విషయాలు**

అయోధ్య రామాలయంలో కోట్లాది రూపాయల స్వామివారి సొమ్మును సిబ్బంది కాజేసిన అంశానికి సంబంధించి సిట్ మధ్యంతర నివేదికలో సంచలన విషయాలు బయటపడ్డాయి. నోట్లు లెక్కించే సిబ్బంది సీసీటీవీలను కవర్ చేయడం, చోరీచేసిన డబ్బును టాయిలెట్లలో దాచటం వంటి దొంగ పనులు దర్యాప్తులో వెలుగుచూశాయి. సిబ్బంది చేతివాటానికి నైతిక బాధ్యత వహించి శ్రీరామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్ ప్రధానకార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా తమ పదవులకు రాజీనామా చేశారు.అయోధ్య రామాలయంలో భక్తులు సమర్పించుకునే విరాళాలను బ్యాంకులో జమ చేసే సమయంలో నోట్ల కట్టల్లో నోట్లు తక్కువ రావటంతో అధికారులకు అనుమానం వచ్చింది. హుండీల్లో రోజుకు సగటున 6నుంచి 7లక్షల రూపాయల కానుకలు వస్తుండగా, 500రూపాయల నోట్ల కట్టల్లో పదేపదే నగదు తక్కువ వస్తుండటాన్ని గుర్తించారు. అప్రమత్తమైన ఆలయ అధికారులు సిబ్బందికి తెలియకుండా లెక్కింపుగదిలో రహస్య కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటిలో సిబ్బంది చేతివాటమంతా రికార్డ్ అయింది. కొందరు ఉద్యోగులు ఉద్దేశపూర్వకంగా సీసీటీవీ కెమెరాలకు అడ్డుగా నిలబడగా, మరో ఉద్యోగి నోట్ల కట్టల నుంచి డబ్బులు తీసి దుస్తుల్లో దాచుకోవడం రహస్య కెమెరాల్లో స్పష్టంగా రికార్డైంది. ఈ ఏడాది ఏప్రిల్ 27నుంచి జూన్ 5 మధ్యకాలంలోనే 70సార్లు చోరీ జరిగినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా వెల్లడైనట్లు సిట్ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో భారీ భూకంపం

**టి-మీడియా, జూలై 27,ఢిల్లీ బ్యూరో :**

పాకిస్థాన్ లో శనివారం (జూన్ 27) ఒక మోస్తరు భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.4గా నమోదైనట్లు యూరోపియన్-మెడిటేరియన్ సీస్మలాజికల్ సెంటర్ అధికారికంగా వెల్లడించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో తీవ్ర భయాందోళనకు గురైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాల నుంచి ప్రాణాలు చేతిలో పట్టుకుని వీధుల్లోకి పరుగులు తీశారు.

**35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం**

యూరోపియన్-మెడిటేరియన్ సీస్మలాజికల్ సెంటర్ అందించిన ప్రాథమిక నివేదికల ప్రకారం.. ఈ భూకంప కేంద్రం భూమి అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు గుర్తించారు. భూకంపం సంభవించిన వెంటనే స్థానిక విపత్తు నిర్వహణ సంస్థలు రంగంలోకి దిగాయి. భూప్రకంపనల తీవ్రతకు కొన్ని భవనాలు స్వల్పంగా ఊగినప్పటికీ.. ఈ ఘటనకు సంబంధించిన ఆస్తి నష్టం లేదా ప్రాణ నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది. సరిహద్దు మరియు ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నష్టాన్ని అంచనా వేస్తున్నారు.




## ఇలాంటి గౌరవం అందుకున్న తొలి అధ్యక్షుడిని నేనే

• **థాంక్యూ తెలంగాణ : డొనాల్డ్ ట్రంప్**



**టి-మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో**

హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం పక్కన ఉన్న రహదారికి తన పేరు పెట్టడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ట్రూత్‌లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన ఫొటోను ఆయన తన పోస్ట్?లో పంచుకున్నారు. తన పేరుతో రోడ్డుకు నామకరణం చేయడంపై తెలంగాణ ప్రభుత్వానికి ట్రంప్ కృతజ్ఞతలను తెలిపారు. ఈ విధంగా గౌరవాన్ని అందుకున్న తొలి అమెరికా అధ్యక్షుడిని తానేనని తన పోస్టులో పేర్కొన్నారు.

**ఆ రోడ్‌కు ట్రంప్ అవెన్యూగా నామకరణం**

అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23న హైదరాబాద్ నగరంలో విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కన ఉన్న రోడ్డుకు 'డొనాల్డ్ ట్రంప్ అవెన్యూ'గా నామకరణం చేస్తూ రూపొందించిన ప్రత్యేక ఫలకాన్ని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌తో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. అమెరికా టెక్ కంపెనీలు అయిన మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్‌లు ఈ రోడ్డుకు సమపంలోనే ఉన్నాయి. తెలంగాణ, యూఎస్? మధ్య వాణిజ్య, వ్యాపార, పెట్టుబడి సంబంధాలు మరింత బలోపేతం అవుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది.

**అమెరికాతో ఉన్న ప్రత్యేక బంధానికి గుర్తుగా**

డొనాల్డ్? ట్రంప్ అవెన్యూ ఫలకాన్ని ఇటీవల ఆవిష్కరించిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్, అమెరికాల మధ్య ఉన్నది కేవలం రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న దౌత్య సంబంధం కాదని, ఇది ప్రజలు, కుటుంబాల మధ్య ఏర్పడిన అనుబంధమని తెలిపారు. అమెరికా అనేది మ్యాప్‌లో చూసే ఒక దేశం కాదని, అక్కడ చదువుకుంటున్న మన పిల్లలు, జాబ్? చేస్తున్న బంధువులు, స్టార్టప్‌లు పెడుతున్న యువత రూపంలో అమెరికా ప్రతి తెలుగు ఇంట్లో భాగమైందని తెలిపారు.అక్కడ వేగంగా విస్తరిస్తున్న భాషగా తెలుగు నిలవడం గర్వకారణమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్ సమిట్ 2025'లో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినట్లుగా అమెరికాతో ఉన్న ప్రత్యేక బంధానికి గుర్తుగా ఇక్కడి యూఎస్ కాన్సులేట్ సమీపంలోని ప్రధాన రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలని నిర్ణయించామని భట్టి విక్రమార్క తెలిపారు. దక్కన్ సంస్కృతి ఉట్టిపడేలా నిర్మించిన యూఎస్ కాన్సులేట్ కొత్త భవనం సాంస్కృతిక దౌత్యానికి ప్రతీకగా నిలుస్తోందని అభివర్ణించారు.

**అమెరికా ఫస్ట్ అంటే ఒంటరిగా ఎదగడం కాదు**

భారత్-అమెరికాల వ్యూహాత్మక భాగస్వామ్యంలో హైదరాబాద్ కాన్సులేట్ పరిధిలోని ప్రాంతాలు వేగంగా వృద్ధి చెందుతున్నాయని అమెరికా రాయబారి సెర్గియో గోర్ అన్నారు. హైటెక్ సిటీ నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల వరకు ఈ ప్రాంతం సాధిస్తున్న ప్రగతి మన ద్వైపాక్షిక సంబంధాల వేగాన్ని నిర్వచిస్తోందని ఆయన తెలిపారు. 'అమెరికా ఫస్ట్' అంటే అమెరికా ఒంటరిగా ఎదగడం కాదని తాము నిరూపిస్తున్నామని సెర్గియో గోర్? వెల్లడించారు.

## 24 గంటల ముందే
## పేపర్ లీక్..
# పరీక్ష వాయిదా

**టి-మీడియా, జూలై 27, ముంబై:**




మహారాష్ట్రలో 'టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్'పరీక్ష ప్రశ్నపత్రం లీకేజీ కలకలం రేపింది. నీట్ పరీక్ష వివాదం సద్దుమణగక ముందే, జూన్ 28, 2026న జరగాల్సిన ఉపాధ్యాయ అర్హత పరీక్ష పేపర్ లీక్ అవ్వడం విద్యాశాఖ పనితీరును మరోసారి ప్రశ్నార్థకం చేసింది. పరీక్షకు కేవలం 24 గంటల ముందు ఈ లీక్ వ్యవహారం బయటపడటంతో అధికారులు పరీక్షను వాయిదా వేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.థానే జిల్లాలోని భివండి పోలీసులు శనివారం (జూన్ 27) ఉదయం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో కొంతమంది వ్యక్తుల వద్ద టెట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నలు లభ్యమయ్యాయి. పూణేలోని మహారాష్ట్ర రాష్ట్ర పరీక్షల మండలి అధికారులు ఈ ప్రశ్నలను అసలు ప్రశ్నపత్రంతో సరిపోల్చగా, అవి నిజమైనవేనని ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో భివండి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది.రాష్ట్రవ్యాప్తంగా 1,028 కేంద్రాలలో దాదాపు 4,28,000 మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకావాల్సి ఉంది. పరీక్షను పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే తమ ప్రాధాన్యత అని బోర్డు తెలిపింది. సమగ్ర విచారణ ముగిసే వరకు జూన్ 28 నాటి పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

గతంలో 2025లో కొల్హాపూర్‌లో కూడా ఇలాగే టెట్ పేపర్ లీక్ కావడం గమనార్హం. వరుస లీకేజీలతో కాబోయే ఉపాధ్యాయుల భవిష్యత్తు ఇప్పుడు అగమ్యగోచరంగా మారింది.లీకేజీకి కారణమైన నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. ఈ వ్యవహారంలో వ్యవస్థలోని అంతర్గత సభ్యుల ప్రమేయం ఉందా అనే కోణంలో దర్యాప్తు సాగుతోంది. త్వరలోనే లీకేజీ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అభ్యర్థులు అధైర్యపడకుండా అధికారిక వెబ్‌సైట్‌ను ఫాలో అవ్వాలని బోర్డు సూచించింది. రాబోయే రోజుల్లో కొత్త పరీక్ష తేదీని మరియు ఇతర తాజా సమాచారాన్ని మహారాష్ట్ర రాష్ట్ర పరీక్షల బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో సమగ్రంగా ప్రకటిస్తారు.

## వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ఎఫెక్ట్?!

4లో..

## వెలిగొండ రైతులు రాష్ట్రానికి ఆదర్శం

# భారత కంపెనీ, సీఈఓపై అమెరికా ఆంక్షలు

- **సూడాన్ అంతర్యుద్ధానికి ప్రోత్సహించారంటూ ఆరోపణలు**

**టి-మీడియా, జూలై 27,ఢిల్లీ బ్యూరో :**

సూడాన్‌లో కొనసాగుతున్న అంతర్యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేయడంలో పాత్ర పోషించారనే ఆరోపణలతో భారతీయ కంపెనీతో పాటు దాని సీఈఓపై అమెరికా ఆంక్షలు విధించింది. అమెరికా ట్రెజరీ విభాగంలోని విదేశీ ఆస్తుల నియంత్రణ కార్యాలయం (ఓఎఫ్ఏసీ) శుక్రవారం ఎనిమిది మంది వ్యక్తులు, సంస్థలపై ఆంక్షలు ప్రకటించింది.

**రాయ్?పుర్?కు చెందిన కంపెనీపై ఆంక్షలు**

ఆంక్షలు ఎదుర్కొన్న సంస్థల్లో రాయ్‌పుర్‌కు చెందిన ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ (అమీన్ ఎక్స్‌ప్లోజివ్ ప్రైవేట్ లిమిటెడ్ అని కూడా పిలుస్తారు)కూడా ఉంది. ఈ సంస్థ సీఈఓ అలోక్ చౌధరీ పేరును కూడా అమెరికా నిషేధిత జాబితాలో చేర్చింది. అమెరికా ఆరోపణల ప్రకారం, ఎస్‌బీఎల్ ఎనర్జీ 'అమిన్ ఎక్స్‌ప్లోసివ్ ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో కూడా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ సంస్థ 200కు పైగా పేలుడు పదార్థాలు, సంబంధిత సామగ్రి సరఫరాలను సూడాన్‌లోని ఒక కంపెనీకి పంపినట్లు అమెరికా పేర్కొంది. ఆ సంస్థ ద్వారా ఈ పేలుడు పదార్థాలు సూడాన్ సాయుధ దళాల ఆయుధ నిల్వలకు చేరాయని, అనంతరం అవి బాంబుల తయారీలో వినియోగించబడ్డాయని అమెరికా ట్రెజరీ విభాగం ఆరోపించింది.

**'సూడాన్ అంతర్యుద్ధాన్ని మరింత తీవ్రతరం'**



అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ మాట్లాడుతూ, ఈ నెట్‌వర్క్‌లు సూడాన్ సాయుధ దళాలు (ఎస్ఏఎఫ్), రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్ఎస్ఎఫ్) రెండింటికీ ఆయుధాలు, పేలుడు పదార్థాలు, విదేశీ యోధులను అందించాయని పేర్కొన్నారు. ఈ మద్దతు కారణంగానే సూడాన్‌లో ప్రపంచంలోనే అత్యంత తీవ్రమైన మానవతా సంక్షోభం మరింత పొడిగించబడిందని, ఉగ్రవాద సంస్థలు కార్యకలాపాలు సాగించేందుకు కూడా అవకాశం కల్పించిందని ఆయన ఆరోపించారు.

**సూడాన్, ఈజిప్టు సంస్థలపైనా ఆంక్షలు**

ఎస్‌బీఎల్ ఎనర్జీతో పాటు సూడాన్‌కు చెందిన టార్గెట్ మల్టీయాక్టివిటీస్ కంపెనీ (టీఎంఏసీ), దాని జనరల్ మేనేజర్ తారిక్ హుస్సేన్ మహమ్మద్ మదానీపై కూడా అమెరికా ఆంక్షలు విధించింది. టీఎంఏసీ సంస్థ సూడాన్ రక్షణ పరిశ్రమ వ్యవస్థ (డీఐఎస్)తో సంబంధాలు కలిగి ఉందని, దేశ సైనిక అవసరాల కోసం ఆయుధాలు, పేలుడు పదార్థాల సరఫరాలో కీలక పాత్ర పోషించిందని అమెరికా పేర్కొంది. సూడాన్‌లో అతిపెద్ద రక్షణ సంస్థగా ఉన్న డిఫెన్స్ ఇండస్ట్రీస్ సిస్టమ్ (డీఐఎస్) సాయుధ దళాల ఆయుధాగారాన్ని నిర్వహిస్తోందని అమెరికా ట్రెజరీ తెలిపింది. ఇరాన్‌తో పాటు ఇతర దేశాల నుంచి సైనిక సామగ్రిని సమకూర్చడంలో ఈ సంస్థ కీలకంగా వ్యవహరించిందని ఆరోపించింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అనుబంధ సంస్థలు సూడాన్ అంతర్యుద్ధాన్ని కొనసాగించేందుకు, పౌరులపై దాడులు జరిపేందుకు సహకరించాయని అమెరికా పేర్కొంది.కొలంబియా మాజీ సైనికుల నియామక నెట్‌వర్క్‌పైనా చర్యలుసూడాన్‌లో ఆర్ఎస్ఎఫ్ తరఫున పోరాడేందుకు మాజీ కొలంబియా సైనికులను నియమించేందుకు పనిచేసిన అంతర్జాతీయ నెట్‌వర్క్‌పై కూడా అమెరికా చర్యలు తీసుకుంది. ఈ నెట్‌వర్క్‌కు సంబంధం ఉన్న పనామాకు చెందిన పలువురు అధికారులు, సంస్థలపై కూడా ఆంక్షలు విధించింది. నియామక కార్యకలాపాలను గోప్యంగా నిర్వహించేందుకు 'టాలెంట్ బ్రిడ్జ్ ఎస్ఏ' అనే సంస్థను ఉపయోగించినట్లు అమెరికా ఆరోపించింది.

**ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న సూడాన్ సంక్షోభం**

2023 ఏప్రిల్?లో సూడాన్ ఆర్మీ చీఫ్ అబ్దుల్ ఫత్తా అల్ బుర్హాన్–ఆర్ఎస్ఎఫ్ కమాండర్ మొహమ్మద్ హమ్దాన్ డాగ్లోల మధ్య ఘర్షణ నెలకొంది. దీంతో సూడాన్‌లో సాయుధ దళాలు, రాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ మధ్య అంతర్యుద్ధం కొనసాగుతోంది. ఈ ఘర్షణల కారణంగా లక్షలాది మంది నిరాశ్రయులుగా మారగా, వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. మానవతా సంక్షోభం రోజురోజుకూ తీవ్రమవుతున్న నేపథ్యంలో, యుద్ధానికి మద్దతు అందిస్తున్న నెట్‌వర్క్‌లపై చర్యలు కొనసాగిస్తామని అమెరికా స్పష్టం చేసింది.



## మానవత్వం చాటిన సింగరేణి సర్పంచ్ ప్రతాప్ (టోనీ)

- **నిరుపేద షాబీర్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం**

**టీ మీడియా,జూన్27,సింగరేణి(కారేపల్లి):**

సింగరేణి గ్రామానికి చెందిన నిరుపేద షాబీర్ కుటుంబం ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) మానవతా దృక్పథంతో స్పందించారు. కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.10,000 నగదు అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) మాట్లాడుతూ,గ్రామంలోని నిరుపేదలు,ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయం అందించి మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు.సర్పంచ్ అందించిన ఆర్థిక సహాయానికి షాబీర్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.కష్టసమయంలో అండగా నిలిచిన టోనీ సేవా భావాన్ని గ్రామ ప్రజలు,స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,ప్రముఖ వ్యాపారవేత్త సురేందర్ మణియర్, జకియా, మతీన్, వార్డు సభ్యుడు ఎండీ యాకుబ్ అలీ,యాకూబ్ పాషా,సిరాజుద్దీన్, అఫ్సర్,రియాజ్, అజమ్,జావేద్, సికిందర్, కబీర్, మేదరి వెంకన్న, కిరణ్, ఎస్‌కే షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు అర్ధరాత్రి గుడిసె దగ్ధం

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మున్సిపల్ 21 వ వార్డు, వనపర్తికి చెందిన మనిగిల్ల లక్ష్మి భర్త కృష్ణయ్య గుడిసె ప్రమాదవశాత్తు అర్ధరాత్రి కాలిపోయింది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు . వీరు రాత్రి లేనందువల్ల పెళ్లికి పోయి రానందువల్ల పెద్ద ప్రమాదం తప్పింది. చుట్టుపక్కల ఇండ్ల వాళ్ళు నిద్ర లేచి నీళ్లు పోసి చల్లార్చారు. మనిగిళ్ళ లక్ష్మి కుటుంబాన్ని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, 18 వ వార్డు కౌన్సిలర్ గంధం మదన్, సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం. పరమేశ్వర చారి, సిపిఎం 21 వార్డు సీనియర్ నాయకులు డి.కురుమయ్య డిమాండ్ చేశారు. మే 9న సిపిఎం బృందం పర్యటించి గుడిసె పరిసరాలను పరిశీలించి వెంటనే తాసిల్దారు, గిర్దావరితో ఫోన్ చేసి చెప్పడంతో పంచనామా జరిగింది . మేఘారెడ్డి వనపర్తి శాసనసభ్యులు ఈ కుటుంబాన్ని ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.బాలరాజు, జి.రాబర్ట్, సి పుల్లయ్య,,డి. దేవరాజు, డి.గట్టయ్య, బాలపీరు, డి. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తమిళ 'స్క్రీన్‌ప్లే కింగ్' కె. భాగ్యరాజ్ కన్నుమూత

**టి-మీడియా, జూలై 27, చెన్నై:**



తమిళ చిత్రపరిశ్రమలో మరో తీరని విషాదం చోటుచేసుకుంది. సౌత్ సినిమా 'స్క్రీన్‌ప్లే కింగ్'గా పేరొందిన ప్రముఖ సీనియర్ నటుడు, దర్శకుడు, రచయిత కె. భాగ్యరాజ్ (73) శనివారం (జూన్ 27) కన్నుమూశారు. ఆకస్మిక గుండెపోటు రావడంతో ఆయనను చెన్నైలోని అపోలో ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. రెండు వారాల క్రితమే (జూన్ 10న) ఆయన గురువు, లెజెండరీ డైరెక్టర్ భరతీరాజా మరణించగా.. ఇప్పుడు ఆయన ప్రియ శిష్యుడు భాగ్యరాజ్ కూడా అనంత లోకాలకు తరలిపోవడంతో కోలీవుడ్‌తో పాటు మొత్తం దక్షిణ భారత సినీ పరిశ్రమ శోకసంద్రంలో మునిగిపోయింది.

**అసిస్టెంట్ డైరెక్టర్ నుండి 'స్క్రీన్‌ప్లే కింగ్' వరకు**

1953 జనవరి 7న ఈరోడ్ జిల్లా గోబిచెట్టిపాళయం సమీపంలోని వెల్లాంకోయిల్‌లో జన్మించిన కృష్ణస్వామి భాగ్యరాజ్.. కేవలం సినిమాపై ఉన్న ప్యాషన్‌తో చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టారు.

**గురువు బాటలో**

ప్రముఖ దర్శకుడు భరతీరాజా వద్ద '16 వయతినిలే' (తెలుగులో పదహారేళ్ల వయసు) వంటి క్లాసిక్ చిత్రాలకు సహాయ దర్శకుడిగా, కథా రచయితగా సినీ ప్రస్థానాన్ని ప్రారంభించారు.

వన్–మ్యాన్ స్టూడియో: కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్, డైరెక్షన్, యాక్టింగ్.. ఇలా అన్ని విభాగాల్లోనూ ఆయన అద్భుత ముద్ర వేశారు. భారీ యాక్షన్ హంగులు లేకుండా, సామాన్య మానవుడి చుట్టూ తిరిగే కథలతో, సునిశిత హాస్యంతో ప్రేక్షకులను కట్టిపడేసే సరికొత్త ట్రెండ్‌కు ఆయన శ్రీకారం చుట్టారు. సినీ ప్రస్థానం: తన సుదీర్ఘ కెరీర్‌లో మొత్తం 75కి పైగా సినిమాల్లో నటుడిగా మెప్పించిన ఆయన, 25 విజయవంతమైన చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన రాసిన స్క్రీన్‌ప్లే స్ట్రక్చర్స్ నేటి తరం యువ దర్శకులకు ఒక పాఠ్యపుస్తకం లాంటివి.

## మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శనివారం తన ఛాంబర్‌లో జిల్లా పరిధిలోని అన్ని మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం నిర్వహణ సహా పలు అంశాలపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టి, దోమల వ్యాప్తి నివారణతో పాటు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అధికారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో ధృవీకరించి, నిజమైన అర్హులను గుర్తించే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎన్ఎఫ్‌బీఎస్ పథకంపై సమీక్ష నిర్వహిస్తూ, ఆయా మున్సిపాలిటీల పరిధిలో మరణించిన వారి వివరాలను సేకరించి, అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో హౌసింగ్ పీడీ విటోబా, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

- **ఎస్ఐ సంతోష్ కుమార్**

**టీ.మీడియా,జూన్27,చింతూరు:**




భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లరాదని (నషా ముక్త భారత్ అభియాన్ ) మత్తు పదార్థాలు లేని భారతదేశం అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతున్నందున జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్,ఎ ఎస్పి హేమంత్, సి ఐ గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు చింతూరు లోని డిగ్రీ కాలేజీలోని విద్యార్థులకు శనివారం ఎస్సై మత్తు పదార్థాల జోలికి వెళ్ళొద్దని, వాటి ద్వారా బానిస కావద్దని విద్యార్థులకు సూచించారు. అలాగే గంజాయి, సేవించటం, అమ్మడం, రవాణా చేయడం, రవాణా చేసే వారికి సహకరించడం నేరమన్నారు. గంజాయి అమ్మేవారు ఎవరైనా ఉంటే తమకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చినవారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారతదేశ పౌరులని,యువత పై రాబోయే కాలంలో ఆధారపడి ఉందని, కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. కాలేజీలో విద్యార్థినులపై ఈవ్ టీజింగ్ కు పాల్పడరాదని అలా చేస్తే నేరం అవుతుందని అన్నారు. అలాగే విద్యార్థినులపై లైంగిక దాడులకు గురవుతున్నారని అలాంటి సంఘటనలు ఏమన్నా జరిగితే తన దృష్టికి తేవాలన్నారు. అలాగే మహిళలపై గృహ హింస కు గురైతే తెలియజేయాలన్నారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని డిగ్రీ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ మురళి శేఖర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ డిపార్మెంట్ శకుంతల,కామర్స్ డిపార్మెంట్ లెక్చరర్లు ఆనంద్, మౌనిక మేడం, పొలిటికల్ సైన్స్ లెక్చరర్ అప్పనమ్మ, తెలుగు లెక్చరర్ లక్ష్మి, బోటనీ డిపార్మెంట్ లెక్చరర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం పై జనసేన ప్రత్యేక దృష్టి

- **పార్టీ బలోపేతానికి కార్యాచరణ**

**టీ.మీడియా,జూన్27,చింతూరు:**



అరకు పార్లమెంట్ పరిధిలోని రంపచోడవరం నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా సమాచార సేకరణ కమిటీ సమావేశం విజయవాడ లో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విశాలాక్షి, వరలక్ష్మి, అప్పారావుతో పాటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడు సతీష్ బేడే కీలకంగా పాల్గొని పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభించేలా, వారిని నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. కార్యకర్తల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి పార్టీ అధిష్ఠానానికి అందించే బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని చర్చించారు. ఈ సందర్భంగా సతీష్ బేడే మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్త వివరాలు పార్టీ దృష్టికి చేరేలా సమాచార సేకరణ ప్రక్రియను పటిష్ఠంగా చేపడతామని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గంలో జనసేనను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్తతో సమన్వయంగా పనిచేస్తామని చెప్పారు. సంప్రదించవలసిన మొబైల్ నంబర్ 9676610098 రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలమైన నాయకత్వంతో ముందుకు తీసుకెళ్లేందుకు పవన్ కళ్యాణ్ ఇచ్చిన దిశానిర్దేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం నియోజకవర్గ సీనియర్ నాయకులు తాటికొండ రాజేంద్ర, గుర్రం సాయి, కోడె రవిబాబు, విష్ణు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు. రంపచోడవరం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు గుర్తింపు కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# కోడి గుడ్డూ భారమవుతోంది!

- **రోజురోజుకూ 'ఎగ్'బాకుతుంది**

**టి-మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో :**

ఒక వైపు కేజీ చికెన్? ధర రూ.300 దాకా చేరగా, అదే వరుసలో క్రమంగా కోడి గుడ్ల ధరలూ అధికమవుతున్నాయి. వారం కిందట వీటి ధర రూ.6.50గా ఉండగా, ప్రస్తుతం అది రూ.7.50కి చేరింది. కేవలం గడిచిన వారం రోజుల్లోనే ఒక్కో గుడ్డుకు రూపాయి చొప్పున పెరిగిపోయాయి. దీంతో సామాన్యులు ఆందోళన చెందుతున్నారు. రిటైల్? దుకాణాల్లోనే కాకుండా బల్క్?గా కొనుగోలు చేసే వ్యాపారులకూ పౌల్ట్రీ రైతులు ప్రస్తుతం ఒక్కో గుడ్డును రూ.6.20 నుంచి రూ.6.35 వరకు విక్రయిస్తున్నారు.పౌల్ట్రీ రైతుల నుంచి రిటైల్? దుకాణాలకు చేరాలంటే రవాణా, లేబర్? ఖర్చులను కలుపుకొని ఒక్కో గుడ్డుకు రూ.6.75 దాకా అవుతోంది. మార్కెట్?లోకి చేరాక కిరాణం దుకాణదారులు ఈ ధరలను రూ.1.15కు పెంచి విక్రయిస్తున్నారు. ఇక సూపర్? మార్కెట్?లో కొనుగోలు చేస్తున్న వారికి రూ.7.30కు అమ్ముతున్నారు. నేషనల్? ఎగ్? కో ఆర్డినేషన్? కమిటీ (ఎన్?ఈసీసీ) ప్రకారం హైదరాబాద్?లో ప్రస్తుతం 30 గుడ్లు ఉండే ట్రే రేటు దాదాపు రూ.190.5గా దాకా విక్రయిస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి రిటైల్ ధరలో ఒక్కో గుడ్డును రూ.7.30 నుంచి రూ.7.50 వరకు అమ్ముతున్నారు.



**రైతులకు భారమవుతున్న కోళ్ల దాణా**

ఇలా పౌల్ట్రీల నుంచే ధరలు పెరగడానికి కారణం కోళ్ల దాణా భారంగా మారడమేనని రైతులు చెబుతున్నారు. పౌల్ట్రీల్లో కోళ్లకు దాణాగా సోయా, మక్కలు, తౌడు, నూకలు (బ్రోకెన్? రైస్)లను కలిపి వేస్తారు. వీటి రేట్లు తీవ్రంగా పెరిగాయని, అదనపు భారం పడుతోందని రైతులు వాపోతున్నారు. దాణాకు తోడు కోళ్లకు అందించే మెడిసిన్? రేట్లు కూడా పెరగడంతో పౌల్ట్రీ రైతులు అల్లాడిపోతున్నారు.కేవలం సోయా ధరలే గతంలో క్వింటాలుకు రూ.3,200 ఉండగా, ఇప్పుడు దాదాపు రెండింతలు పెరిగి రూ.6,200కు ఎగబాకింది. ఇక కిందటి నెలలో క్వింటాల్ మక్కలకు రూ.1,950 ఉండగా, ప్రస్తుతం రూ.2,500కు పెరిగింది. కొద్ది రోజుల కిందట తౌడు క్వింటాల్ రూ.1,560కు లభిస్తుండగా, ఇప్పుడు రూ.2 వేలకు దొరుకుతోంది. ఇక బ్రోకెన్ రైస్? గతంలో క్వింటాల్?కు రూ.1,500 కాగా, ప్రస్తుతం ఇది కూడా రూ.2 వేలకు చేరింది.

**ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ**

ఉమ్మడి వరంగల్? జిల్లాలో మొత్తం 110 దాకా కోళ్ల పౌల్ట్రీలు ఉన్నాయి. దాదాపు 55 లక్షల కోళ్లు వీటి పరిధిలో ఉన్నాయి. వీటి ద్వారా ఒక్కో రోజు 38 నుంచి 40 లక్షల వరకు గుడ్లు ఉత్పత్తి అవుతుంటాయి. వీటిలో రోజూ ఉమ్మడి జిల్లాలోనే 10 లక్షల వరకు అమ్ముడవుతాయి. మిగిలిన 30 లక్షల గుడ్ల వరకు కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఉత్తర్?ప్రదేశ్?, అస్సాం రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. సాధారణంగా చలి, వర్షాకాలాలతో పోల్చితే వేసవిలో గుడ్లను తక్కువగా తింటుంటారు. దీనికి తోడు ఏప్రిల్?లో పశ్చిమాసియా యుద్ధం వల్ల కొద్ది మేర గుడ్ల రేట్లు పడిపోయాయి.

**భవిష్యత్తులో మరింత పెరగొచ్చు!**

పౌల్ట్రీల్లో ఒక్కో గుడ్డు ఉత్పత్తి కావాలంటే కనీసం రూ.5.50 వరకు రైతులు ఖర్చు చేయాల్సి వస్తుంది. అయితే ఏప్రిల్?లో యుద్ధం, వేసవి కారణంగా కేవలం రూ.3.50కే విక్రయించారు. క్రమంగా మే నెలలో రూ.5.60కు పెంచారు. ఇక జూన్? 18 నుంచి రూ.6.35కు అమ్ముతున్నారు. మార్కెట్?కు చేరేసరికి ఈ ధరపై రూపాయి నుంచి రూ.1.20 వరకు పెరుగుతోంది. దాణా ధరలు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో ఇంకా పెరిగే వీలుందని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు.

## బట్టతల, తిప్పి కొడితే 5 అడుగులు..

- **40 మంది మహిళల్ని ఎలా మోసం చేశావురా..**

**టి-మీడియా, జూలై 27, గుంటూరు :**



తానో రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని.. తమది ఉన్నత కుటుంబమని చెప్పుకుంటూ.. మ్యాట్రిమోనీలో అమ్మాయి నుంచి డబ్బులు కాజేస్తున్న ఓ కేటుగాడికి చెక్ పెట్టారు పోలీసులు. విరాల్లోకి వెళ్తే.. గుంటూరు జిల్లా పాండురంగనగర్‌కు చెందిన వక్కలగడ్డ సాంబశివరావు (36) అనే వ్యక్తికి ఇప్పటికే భార్య, పిల్లలు ఉన్నారు. గతంలో ఇతను ఒక పత్రికలో పనిచేసేవాడు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి, పెళ్లి పేరుతో మహిళలను మోసం చేస్తుండటంతో సదరు పత్రికా యాజమాన్యం ఇతడిని ఉద్యోగం నుండి తొలగించి కేసు కూడా పెట్టింది. అయినప్పటికీ సాంబశివరావు తన బుద్ధి మార్చుకోలేదు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లలో ఖరీదైన వస్త్రాలు, లగ్జరీ కార్లు, బంగారు ఆభరణాలు ధరించిన ఫోటోలను పోస్ట్ చేస్తూ తానే ఆ సంస్థకు సీఈఓనని నమ్మబలికేవాడు. ముఖ్యంగా భర్త చనిపోయిన, విడాకులు తీసుకుని ఒంటరిగా ఉంటున్న మహిళలను టార్గెట్ చేసుకుని పరిచయాలు పెంచుకునేవాడు. వివాహం చేసుకుంటానని నమ్మించి, అత్యవసరంగా డబ్బు అవసరమంటూ ఒక్కొక్క బాధితురాలి నుండి రూ.2 లక్షల నుండి రూ.10 లక్షల వరకు నగదు, బంగారు నగలు కాజేసేవాడు. సొమ్ము చేతికి చిక్కగానే వారి ఫోన్ నంబర్లను బ్లాక్ లిస్టులో పెట్టి ముఖం చాటేసేవాడు. 2020 నుంచి ఇప్పటివరకు సుమారు 40 మందికి పైగా మహిళలను ఈ విధంగా మాయమాటలతో బురిడీ కొట్టించినట్లు విచారణలో తేలింది.తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెంకు చెందిన రాజ్యలక్ష్మి, విశాఖపట్నం జిల్లా పరవాడకు చెందిన దుర్గ భవానీ, తెలంగాణలోని కోదాడకు చెందిన జ్యోతితో పాటు పలువురు మహిళలను వివాహం చేసుకుని వదిలేశాడు. ఇటీవల ముదినేపల్లి మండలానికి చెందిన ఒక మహిళకు పెళ్లి చేసుకుంటానని పరిచయమైన సాంబశివరావు, అత్యవసరంగా డబ్బు కావాలని ఆమెను నమ్మించి, బెదిరించి పది కాసుల బంగారం, ఒక లక్ష రూపాయల నగదు కాజేసి పరారయ్యాడు. తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు ముదినేపల్లి పోలీసులను ఆశ్రయించడంతో ఈ భారీ మోసం వెలుగుచూసింది. పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో దొంక లాగడంతో నిత్య పెళ్ళికొడుకు పాపాల భైరవం బద్దలైంది.బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి.. అతని వద్ద నుండి భారీగా సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిలో 24 గ్రాముల బంగారు నాన్ తాడు, 10.5 గ్రాముల ఒక జత బంగారు బుట్టలు, 23.5 గ్రాముల ఒక సాదా బంగారు చైన్, రెండు బంగారు ఉంగరాలు, ఓ కారు ఉన్నాయి. వీటితో పాటు నేరాలకు ఉపయోగించిన 6 సెల్‌ఫోన్లు, 10 సిమ్ కార్డులు, 4 బ్యాంక్ పాస్‌బుక్కులు, 9 ఏటీఎం కార్డులు. మోసాలకు వెళ్లేటప్పుడు ధరించే 4 రోల్డ్ గోల్డ్ చేతి కడియాలు, 5 రోల్డ్ గోల్డ్ ఉంగరాలు, 3 రోల్డ్ గోల్డ్ చైన్లు, పెళ్లి వస్త్రాలతో పాటు ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకునే 2 పెళ్లి బాసికాలు దొరికాయి.ఈ ఘటన నేపథ్యంలో జనాలకు పోలీసులు కీలక సూచలు చేశారు. మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్లలో వచ్చే ఇటువంటి ఆకర్షణీయమైన ప్రొఫైల్స్ పట్ల మహిళలు, వారి కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, పూర్తి వివరాలు విచారించకుండా ఎవరికీ నగదు, నగలు ఇచ్చి మోసపోవద్దని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్సుయాత్ర

**టీ మీడియా, జూన్ 27 పెబ్బేరు:**



వనపర్తి జిల్లా పెబ్బేరుపట్టణంలో దివంగతనేత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఎస్టి లకు ప్రవేశ పెట్టిన రిజర్వేషన్ లు 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆదేశాల మేరకు టి పి సి సి ఆధ్వర్యంలో చేపట్టిన బస్ యాత్ర వనపర్తి నియోజకవర్గనికి చేరుకున్న సందర్భంగా పెబ్బేరు మండలం నుండి భారీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాపర్ల రామ్ రెడ్డి ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి నాయుడు జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రంజిత్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజేష్ సర్పంచు బాలు నాయకులు గుమ్మడం తాండ ఉపసర్పంచ్ గోవింద్ నాయక్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోవిందు నాయుడు జైపాల్ రెడ్డి మాజీ డైరెక్టర్ రాములు రాధాకృష్ణ సుధాకర్ చిన్న గుమ్మడం శేఖర్ మల్లి కార్జున్ చంద్రయ్య నాయకు దశరతం దేవన్న గౌడ్ మన్నెం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



## 30న కాలేజీల బంద్ :ఆర్.కృష్ణయ్య

**టి-మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో:**

తెలంగాణ రాష్ట్రంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30వ తేదీన (మంగళవారం) రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల బంద్‌కు పిలుపునిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధులను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఈ బంద్ రోజున కేవలం విద్యాసంస్థల మూసివేతకే పరిమితం కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కలెక్టరేట్లు, ఆర్డీవో,ఎమ్మార్వో కార్యాలయాలను పెద్ద ఎత్తున ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా విద్యార్థి, యువజన సంఘాలు ఈ ఆందోళనలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**18 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలా?**

ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు సకాలంలో అందకపోవడం వల్ల రాష్ట్రంలోని సుమారు 18 లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలు అంధకారంలో పడుతున్నాయని ఆర్.కృష్ణయ్య తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బకాయిలను క్లియర్ చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని ఆయన నేరుగా విమర్శించారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు రాక సర్టిఫికెట్లు ఆపేస్తుండటంతో ఉన్నత చదువులు చదవలేక, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక ఎంతోమంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తుచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఈ రూ.8వేల కోట్ల బకాయిలను విడుదల చేయకపోతే, రాబోయే రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## యువజన నాయకుడికి వాకిటి శ్రీధర్ పరామర్శ

**టీ మీడియా, జూన్ 27, వనపర్తి బ్యూరో :**



20వ వార్డు బీఆర్ఎస్ యువజన నాయకుడు ఉండేకోటి బాలరాజుకు,చిన్న కుమారునికి బీచుపల్లి వెళ్లి వస్తుండగా వనపర్తి మర్రికుంట దగ్గర కుక్క అడ్డం వచ్చిన కారణంగా ఇద్దరికి దెబ్బలు తగిలినవి.ఈ సందర్భంగా 20వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి సునీల్ వాల్మీకి సమాచారం ఇవ్వగా విషయం తెలుసుకున్న వనపర్తి జిల్లా బీఆర్ఎస్ మాజీ అధికార ప్రతినిధి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వెంటనే బాలరాజు ఇంటికి వెళ్లి పరామర్శించి గాయల పరిస్థితి ని చూసి మనోధైర్యాన్ని నింపి మంచి చికిత్స తీసుకోవాలని చెప్పడం జరిగింది.అలాగే బీఆర్ఎస్ పార్టీ తరుపున అండగా ఉంటాము అని భరోసా ఇవ్వడం జరిగింది.

# పల్లె ప్రజల కష్టాలు తీర్చేది ఇందిరమ్మ రాజ్యమే

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**టీ మీడియా, జూన్ 27, కూసుమంచి:**
సమస్యలతో ఇబ్బందులు పడుతున్న పల్లె ప్రజల కష్టాలు తీర్చేది స్వర్గీయ తల్లి ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కూసుమంచి మండలం లోని వివిధ గ్రామాల్లో బి టీ రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి శనివారం మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలములోని జక్కేపల్లి రోడ్డు గైగొల్ల పల్లి నుండి దుబ్బ తండ వరకు 210.26 లక్షల వ్యయంతో, దుబ్బ తండ వయా కొత్తూరు నుండి ఎర్రగడ్డ తండా వరకు 450 లక్షలు, అలాగే 203.69 లక్షల వ్యయంతో లాల్ సింగ్ తండా నుండి సూర్యాపేట జిల్లా మోతె మండలం నేరేడువాయి గ్రామం వరకు నిర్మించనున్న బి టి రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. విద్య వైద్యం ఆరోగ్యం పారిశుద్ధ్యం త్రాగునీరు వంటి పలు ప్రధాన సమస్యల పరిష్కారంతో తమ ప్రభుత్వం ముందుకు వెళు తున్నామని ఆయన పేర్కొన్నారు. తాను ఎంపీగా ( గతంలో ) ఈ ప్రాంత పర్యటనకు వచ్చినప్పుడు రహదారులు ఇరుకు, గుంతలు, ఇబ్బందికరం గా ఉండి ప్రజలు పడ్డ తీవ్ర ఇబ్బందులు తాను స్వయంగా చూశానని ఆయన గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అదృష్టం కలగడం తాను ఓ వరంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. త్వరిత గతిన ఈ రోడ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ వేగవంతం పనులు పూర్తయినందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేద కుటుంబాల సొంత ఇంటి నిర్మాణ కల నెరవేర్చుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం ద్వారా సకారం చేస్తున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి చివరి నిరుపేద వరకు ఇల్లు నిర్మించేందుకు విడతల వారీగ ఇందిరమ్మ గృహ మంజూరి, నిర్మాణం పూర్తి చేసి, సొంతింటి నిర్మాణ కల నెరవేర్చడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదింటికి ఉచిత విద్యుత్తు సరఫరా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రైతుల రెండు లక్షల రుణమాఫీ, రైతులకు ఎకరాకి 12 వేల రైతు భరోసా, వరి పంట ధాన్యం క్వింటా ఒక్కంటికి 500 రూపాయల బోనస్సు అందిస్తున్నామని ఆయన సవివరంగా పేర్కొన్నారు. ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొను జిల్లాలోని చింతకాని మండలం జగన్నాధపురం లో జరుగు బహిరంగ సభను అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కి ఆర్థిక లోటు సమస్య ఉన్నప్పటికీ, వాటిని అధిగమిస్తూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాజీ పడకుండా, చిత్తశుద్ధితో,ఎనలేని కృషి చేస్తున్నామని మంత్రి శ్రీనివాసరెడ్డి సగర్వంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి తాటిపాముల జస్వంత్ కుమార్, తహసిల్దార్ సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, జూకూరి గోపాల్ రావు, కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి, సర్పంచ్ జర్పుల శ్రీను, నాయకులు చాట్ల పరశురాం, మహమ్మద్ అహ్మద్ అలీ, నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ముదిగొండ గ్రంథాలయానికి మహర్దశ

- స్థలాన్ని సందర్శించిన చైర్మన్ ఖాదర్ బాబా

**టీ మీడియా, జూన్ 27 ముదిగొండ :**
మండల కేంద్రంలో గ్రంథాలయానికి మహర్దశ పట్టుకుంది. తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సహకారంతో పాత గ్రంథాలయ స్థానంలో నూతన గ్రంథాలయం నిర్మాణానికి నిధులు మంజూరైయినాయి. ప్రభుత్వం నుంచి రెండు కుంటల స్థలం గ్రంథాలయానికి అందించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో నూతన గ్రంథాలయం రూపొందించుకుంటుంది. ఖమ్మం జిల్లాలో పలు గ్రంథాలయాల ను సందర్శించి గ్రంథాలయాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో గ్రంథాలయాలు అభివృద్ధి జరగనున్నది. ఈ సందర్భంగా ముదిగొండ గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని నిన్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి ఖాదర్ బాబా శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కరరావు సుమలత శ్రీనివాసరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పేదోడి నోటికాడి అన్నం లాగేస్తున్న కేంద్ర ప్రభుత్వం

- ఏఏవై కార్డుదారులకు 35 కిలోల బియ్యం కొనసాగించాలి
- మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్



**టీ మీడియా,జూన్27,సింగరేణి(కారేపల్లి):**
అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) పథకం కింద నిరుపేద కుటుంబాలకు అందిస్తున్న రేషన్ బియ్యంలో కోత విధించడం పేదల ప్రయోజనాలకు విరుద్ధమని రేషన్ డీలర్ల సంఘం మండల గౌరవ అధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్ అన్నారు.శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ,నిరుపేదల ఆకలి తీర్చేందుకు అప్పటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో అంత్యోదయ అన్న యోజన పథకాన్ని ప్రవేశపెట్టి, ప్రతి ఏఏవై కార్డుకు నెలకు 35 కిలోల బియ్యం అందించే విధానాన్ని అమలు చేశారని గుర్తు చేశారు.వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలు,భూమిలేని పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయోగపడిందన్నారు.కుటుంబ సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ఏఏవై కార్డుకు 35 కిలోల బియ్యం అందించేవారని,ప్రస్తుతం ప్రతి సభ్యునికి 7 కిలోల చొప్పున మాత్రమే బియ్యం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పేదల నోటికాడి అన్నం లాగేయడమేనని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెంటనే పునఃసమీక్షించి, గతంలో అమలులో ఉన్న విధంగానే ప్రతి ఏఏవై కార్డుకు నెలకు 35 కిలోల బియ్యం అందించే విధానాన్ని కొనసాగించాలని దారావత్ భద్రు నాయక్ డిమాండ్ చేశారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- జడ్జి నాగలక్ష్మి



**టీ మీడియా ,జూన్ 27,కూసుమంచి.:**
తల్లిదండ్రుల కల నెరవేర్చేందుకు, క్రమశిక్షణతో చదువుకొని విద్యార్థులు సమాజంలో ఉన్నత శిఖరాలకు చేరాలని ఖమ్మం జిల్లా కోర్టు జడ్జి నాగలక్ష్మి ఆకాంక్షించారు. మండల కేంద్రం కుసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు న్యాయ సలహాలు సూచనల చేస్తూ శనివారం వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు చెడు స్నేహాలు, అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలోని చెడు వ్యసనాలకు అలవాటు పడితే, బానిసలుగా తయారై తమ భవిష్య జీవితాన్ని అంధకారం చేసుకున్న వారవుతారని ఆమె ఉద్బోధ చేశారు. విద్యార్థులు అలవర్చుకునే విధానం తీరే వారి భవిష్య జీవితం ఉంటుందని ఆమె సవివరంగా చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదల లక్ష్యసాధనతో విద్యను అభ్యసించి జీవిత ఉన్నత మార్పుతో కుటుంబానికి సమాజానికి సేవలు అందించే స్థాయికి చేరుకోవాలని జడ్జి నాగలక్ష్మి ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జడ్జి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, కూసుమంచి ఎస్ ఐ నాగరాజు, మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల ఓటు హక్కు పదిలంగా ఉండాలి

- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**టీ మీడియా,జూన్27,సింగరేణి(కారేపల్లి):**
ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సర్వే అధికారులకు సూచించారు.శనివారం కారేపల్లి మండల పర్యటనలో భాగంగా భాగ్యనగర్ తండాలో జరుగుతున్న ఎస్ఐఆర్ సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.బీఎల్‌వోలు ఓటర్లకు అందజేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి,వాటిని ఎలా నింపాలో ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. ఓటర్లు ఫారాలను తప్పులు లేకుండా పూర్తి చేసి,బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు తిరిగి అందజేయాలని కోరారు.ఓటరు జాబితాలో పేర్లు,చిరునామాలు లేదా ఇతర వివరాల్లో మార్పులు,చేర్పులు,సవరణలు ఉంటే అదే ఫారంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు ప్రక్రియలో గ్రామ కార్యదర్శులు,బీఎల్‌వోలు,బీఎల్ఏలు అత్యంత బాధ్యతతో వ్యవహరించి సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్,కారేపల్లి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ),సూర్యతండా సర్పంచ్ బానోత్ రాందాస్,నాయకులు గుగులోతు భీముడు,భగవాన్ దాస్,సుధాకర్,నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన దేవరకద్ర ఎమ్మెల్యే



**టీ మీడియా, జూన్ 27 ,దేవరకద్ర:**
మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో బ్రహ్మోస్ మిస్సైల్ యూనిట్ ఏర్పాటుకు సంబంధించి, ఇటీవల రక్షణ శాఖ మంత్రిని కలసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని కలిసి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా త్వరితగతిన బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి ని కోరారు, బ్రహ్మోస్ యూనిట్ ఏర్పాటు వల్ల స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉన్నందున, ఈ ప్రాజెక్టు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే జియంఆర్

## వర్షాలు కురవాలని కృష్ణమ్మకు పూజలు



**టీ మీడియా ,జూన్ 27, ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఖానాపురం గ్రామానికి చెందిన రైతులు వర్షం కోసం రైతుల ఆరాటం, పంట పొలాల్లో వేసిన విత్తనాలు ఎండిపోతున్నాయని, వర్షాలు కురవాలని కృష్ణానదికి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో కృష్ణా నది నీళ్లను తీసుకురావడానికి వెళ్తున్న రైతన్నలు. వరణ దేవుడు కరుణించడం లేదని, సాంప్రదాయ పద్ధతిలో ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో డబ్బు చప్పులతో రైతులు భజన చేస్తే, ఊరేగింపుగా ఖానాపురం గ్రామం నుండి ఆత్మకూర్, జూరాల గ్రామాల మీదుగా కృష్ణా నదికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి, కృష్ణా జలాలను తీసుకొని వచ్చి గ్రామంలో ఉన్న శివాలయంలో శివుడికి కృష్ణానది నీటితో అభిషేకం చేసి వర్షాలకు రావాలని ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు కురిసి పంటలు బతకాలని, ప్రతి రైతు భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటారు,వరుణ దేవుడు కరుణించి వర్షాలు కురవాలని రైతులు కోరుతున్నారు

# ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి



**టీ మీడియా ,జూన్ 27 ,ముదిగొండ :** లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరం అంటూ ఏసీబీ అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించినా అధికారుల తీరు మారడం లేదు. ఏదైనా పనిచేయాలంటే టేబుల్ కింద చేయి పట్టనిదే చేయమంటున్నారు. ప్రజల నిత్యం ఎవరో ఒక అధికారి అవినీతికి పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడుతున్నాడు.తాజాగా ఓ గ్రామపంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన మండలాల్లో శనివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల పరిధిలోని బాణాపురం గ్రామపంచాయతీ కార్యదర్శిగా తమ్మిశెట్టి సురేష్ విధులు నిర్వహిస్తున్నాడు. గ్రామంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి అనుమతి కోరుతూ దరఖాస్తు చేసుకోగా లంచం డిమాండ్ చేశాడు. అడిగినంత ఇవ్వలేనని కొంతవరకు ఇస్తానని వేడుకున్నాడు. అడిగినంత ఇస్తే తప్ప పని కాదని రెండు మూడు నెలల నుంచి తిప్పుతున్నాడు.విసిగి వేసారిన బాధితుడు ఏసీబీని సంప్రదించాడు. వారు పక్కా ప్రణాళికతో శనివారం బాధితుడి నుంచి రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా సురేష్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి!

- జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- సుడా చైర్మన్ పు వాళ్ళ దుర్గ ప్రసాద్ రావు



**టీ మీడియా, జూన్ 27, కామేపల్లి:**
జూన్ 30న మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్తేపల్లి క్రాస్ రోడ్డు వద్ద జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.కామేపల్లి మండలం పండితా పురం లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రైతు ఆశీర్వాద సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర రాష్ట్ర మంత్రులు హాజరవుతారని రాష్ట్రంలో ఎప్పుడు ఎక్కడ జరగనంతగా ఈ సభ జరుగుతుందని తెలియజేశారు.సభ జరగడానికి ముందు రెండు రోజులు వ్యవసాయ స్టాల్స్ కూడా ఏర్పాటు చేసి రైతులకు వివిధ రకాల యంత్రాలు విత్తనాల మీద వ్యవసాయ రంగానికి సంబంధించిన శాస్త్ర సాంకేతిక విషయాల మీద శాస్త్రవేత్తలు అధికారులు అవగాహన కల్పిస్తారని అన్నారు.కావున రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని వ్యవసాయం సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టిందని.బిఆర్ఎస్ హయాంలో మాదిరిగా రైతు భరోసా లో పుట్టలు గుట్టలు పనికిరాని బూములకు ఇచ్చి డబ్బులు దుర్వినియోగం చేసినట్టు చేయకుండా అన్యాయానికి అక్రమాల కు తావు లేకుండా చేసి,సన్నకారు చిన్న కారు రైతులకు మరింత మేలు చేస్తుందని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా బోనస్ డబ్బులు ఇచ్చి నిజంగా కష్టపడి పంటలు పండించిన రైతులకు మాత్రమే మేలు చేస్తున్నదని అన్నారు.ఈ బోనస్ విషయంలో కౌలు రైతులు కూడా మేలు జరుగుతుందని తొమ్మిది రోజుల్లో 9,000 కోట్లు 73 లక్షల మంది రైతులు ఖాతాలో భరోసా డబ్బులు పడబోతున్నాయని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మొక్కజొన్నల కొనుగోలు విషయంలో అనేక రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు నష్టం జరగకుండా అత్యధికసంఖ్యలో కొనుగోలు చేశారని తెలిపారు.అమెరికా ఇరాన్ యుద్ధ నేపథ్యంలో యూరియా రావడం చాలా ఇబ్బందిగా ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర రైతాంగానికి యూరియా సప్లై లో ఇబ్బందులు రాకుండా చేశామని,రైతులు యూరియా విషయంలో కూడా అపోలు పడవద్దని సరిపడా దొరుకుతుందని నకిలీఎరువులు విత్తనాలమ్మే సంస్థల డీలర్ల పై పిడి కేసులు కూడా పెడతామనిటిఆర్ఎస్ హయాంలో హిట్లర్ పాలన మాది ప్రజాపాలనని అన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ షేక్ ఫతే మొహమ్మద్. డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం. పిఎసిఎస్ కొండాయిగూడెం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు.మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్లా మల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ. కోటి. వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్యకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా

- పరామర్శలతో పాటు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం



**టీ మీడియా, జూన్ 27,దమ్మపేట:**
అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దమ్మపేట మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని, ప్రమాదాల్లో గాయపడిన వారిని పరామర్శించారు. పట్వారిగూడెం గ్రామంలో పలువురు బాధితుల ఇళ్లకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు.పట్వారిగూడెంలో స్టెంట్ వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నంగేడ్ల రత్నాకర్ రావును, అనారోగ్యంతో బాధపడుతున్న చెలికాని రంగారావును, శస్త్రచికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరాముల సుబ్బయ్య చారిని, రోడ్డు ప్రమాదంలో గాయపడిన దొడ్డాకుల కార్తీక్‌ను మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే గుళ్ల మరియదాసు కుమార్తెను, చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఇర్ప కాంతమ్మను కలిసి వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.అనంతరం చెన్నువారిగూడెంలో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న కుర్సాం చిన్న రాజులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మెచ్చా నాగేశ్వరరావు పలు అంశాలపై సూచనలు చేశారు. ఓటర్ల వివరాల పరిశీలన కార్యక్రమంపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని, అర్హులైన నిజమైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని, పార్టీ బలోపేతానికి అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, మొగిలి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ రెడ్డిమల్ల నాగయ్య, శ్రీరాముల చక్రధర్ రావు, నడ్డి సత్యనారాయణ, మండవ సత్య, పద్దం అశోక్, కొనకళ్ల సురేష్, కొలికిపోగు వరప్రసాద్, పుల్లా నాగరాజు, కొలికిపోగు రత్నరాజు, కొలికిపోగు ప్రకాష్, పర్స రాంబాబు, కుంజ చిన్నబాబు, ఇర్ప వీరస్వామి, రవి, రాయల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతించిన ఎఫ్ఎల్‌పీసీ

- హెల్త్ ఇన్సూరెన్స్, స్టైపెండ్, కార్పస్ ఫండ్ ఏర్పాటుకు కృషి




**టీ మీడియా ,జూన్ 27 , ఖమ్మం:**
రాష్ట్రంలోని జూనియర్ అడ్వకేట్ల సంక్షేమం, వృత్తి భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర సంక్షేమ విధానాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఫెడరేషన్ ఆఫ్ లీగల్ ప్రొఫెషనల్స్ కమిటీ డిమాండ్ చేసింది. జూనియర్ అడ్వకేట్లకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, నెలవారీ స్టైపెండ్, తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు వంటి అంశాలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరింది.ఖమ్మం నగరంలోని ద్వారకానగర్ లయన్స్ క్లబ్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జూనియర్ అడ్వకేట్ల సంక్షేమ అవగాహన కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు తాళ్లూరి దిలీప్ చౌదరి అధ్యక్షత వహించగా, ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాసరావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బిచ్చల తిరుమలరావు, మామిడి హనుమంతరావు, ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఢ జీూజ చైర్మన్ యడ్లపల్లి రమేష్, అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్త వెంకటేశ్వరరావు, తన్నీరు లలిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాళ్లూరి దిలీప్ చౌదరి మాట్లాడుతూ, 2019 తర్వాత బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న జూనియర్ అడ్వకేట్లందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు, ఐదేళ్లలోపు ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ అడ్వకేట్లకు నెలవారీ స్టైపెండ్, అలాగే తెలంగాణ అడ్వకేట్స్ వెల్ఫేర్ కార్పస్ ఫండ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. అడ్వకేట్ల సంక్షేమాన్ని శాశ్వతంగా బలోపేతం చేయాలంటే కార్పస్ ఫండ్ ఏర్పాటు అత్యంత అవసరమని పేర్కొన్నారు. కేసులో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం జారీ చేసిన చారిత్రాత్మక మధ్యంతర ఆదేశాలను ఫెడరేషన్ హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. ముఖ్యంగా యంగ్ అడ్వకేట్స్ ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫండ్, మహిళా అడ్వకేట్లకు ప్రత్యేక మౌలిక వసతులు, బార్ అసోసియేషన్లలో ప్రాథమిక సౌకర్యాల కల్పన, అడ్వకేట్ల సంక్షేమ చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై సుప్రీంకోర్టు చేసిన సూచనలు దేశవ్యాప్తంగా న్యాయవాదులకు ఎంతో మేలు చేస్తాయని అభిప్రాయపడ్డారు.సీనియర్ న్యాయవాది మామిడి హనుమంతరావు ఈ–ఫైలింగ్ విధానం, సర్టిఫికేట్ ఆఫ్ వెరిఫికేషన్ రూల్స్––2015పై సమగ్ర అవగాహన కల్పించగా, కొత్త వెంకటేశ్వరరావు అడ్వకేట్స్ కో–ఆపరేటివ్ సొసైటీ సభ్యత్వం, దాని ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.బిచ్చల తిరుమలరావు మాట్లాడుతూ, 2019 తర్వాత నమోదు అయిన ప్రతి జూనియర్ అడ్వకేట్‌కు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అందే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.పెద్ద సంఖ్యలో జూనియర్ అడ్వకేట్లు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని వారు అభినందిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. అడ్వకేట్ల సంక్షేమం, వృత్తిభివృద్ధి, ఆర్థిక భద్రత కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## పాలేరుకి చేరిన సాగర్ జలాలు

**టీ మీడియా ,జూన్ 27 ,కూసుమంచి:**
ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ఎట్టకేలకు శనివారం పాలేరు రిజర్వాయర్ కి నాగార్జునసాగర్ జలాలు చేరాయి.వేసవి ప్రభావం, వర్షాలు కురవక పోవడంతో పాలేరు జలాశయ నీటిమట్టం అడుగంటింది. త్రాగునీటి అవసరాల దృష్ట్యా అధికారులు చర్యలు తీసుకొని సాగర్ ఎడమ కాల్వ ద్వారా నీటిని విడుదల చేశారు. నీటి విడుదలతో తాజా పరిస్థితుల మేరకు ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల ప్రజలకు త్రాగునీరు అందనుంది.రోజుకు 4,000 క్యూసెక్కుల ప్రత్యేక ప్రవాహంతో నీరు పాలేరుకు చేరుకుంటోంది. 2.5 టీఎంసీల పూర్తిస్థాయి సామర్థ్యం గల పాలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం 1.1 టీఎంసీల వరకు నీరు నిల్వ ఉంది. జలాశయంలో నీటిమట్టం సుమారు 1 టీఎంసీ స్థాయికి చేరేవరకు ,మరో 1.4 టీఎంసీల నీటిని నిల్వ చేసేవరకు ఈ నీటిని విడుదల చేయనున్నట్లు అధికారులు తెలిపారు.



## ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

- పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రార్థన

**టీ మీడియా, జూన్ 27,దమ్మపేట:**
దమ్మపేట మండలం గుర్వాయిగూడెం గ్రామం శనివారం భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక సందడిని సంతరించుకుంది. గ్రామస్తులు, స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆహ్వానం మేరకు నిర్వహించిన శీతలా పరమేశ్వరి నాభిశిల (బొడ్రాయి), ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.గ్రామ ప్రజలు నిర్వహించిన ప్రతిష్ఠ మహోత్సవం భక్తి వాతావరణంలో ఘనంగా కొనసాగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణ్ మరియు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూనంనేని అరెస్టుకు మూల్యం చెల్లించక తప్పదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్



**టీ మీడియా ,జూన్ 27 , ఖమ్మం :**
పేదల పక్షాన పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం ద్వారా ప్రజా ఉద్యమాలను నిలువరించలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల అనుసరిస్తున్న వైఖరి –ఆక్షేపణీయమని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న వారిని అమానుషంగా తొలగించడమే కాకుండా వారికి మద్దతుగా నిలిచిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుతో పాటు వామపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గుడిసెలు తొలగించిన పేదలకు తక్షణం ప్రత్యామ్నాయ స్థలాలను చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. కూనంనేనితో పాటు వామపక్ష నేతల అరెస్టుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని సురేష్ తెలిపారు. గతంలో పేదలను విస్మరించిన ప్రభుత్వాలు ఏ పరిస్థితి ఎదురైందో ఈ ప్రభుత్వానికి కూడా అదే పరిస్థితి ఎదురవుతుందన్నారు. వందల ఎకరాలు ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వం తలదాచుకునేందుకు గుడిసెలు వేసుకున్న వారి పట్ల మాత్రం నిర్దాయగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఖమ్మంలో పేదలను ప్రభుత్వ స్థలాల నుండి తరలించి పెద్దలు అక్రమించుకుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో జిల్లా అధికారులు సమాధానం చెప్పాలన్నారు. నివాస స్థలాలను ప్రభుత్వమే కేటాయించాలని లేని పక్షంలో పేదలను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ –నేతృత్వంలో ఆందోళనలు చేపడతామని ఆయన తెలిపారు.

# కూతురి చావుకు ప్రతీకారం..

- అల్లుడి హత్యకు అత్తసుపారీ




**టీ మీడియా ,జూన్ 27 ,కాటారం :** తన బిడ్డ చావుకు కారణమై అల్లుడిపై ప్రతీకారం తీర్చుకోవాలని అత్తపగతో రగలిపోయింది. అల్లుడిని అంతమొందించేకు సమయం కోసం ఎదురు చూసింది. తన కూతరిని కడతేర్చిన దుర్మార్గుడిని ఎలాగైనా కడతేర్చాలని నిర్ణయించుకొని సుపారీ ఇచ్చి మరీ అంతం మొందించేకు ప్రయత్నించించింది. ఇంతలోనే కథ అడ్డం తిరిగింది. వివరాల్లోకి వెళ్తే..అల్లుడిని హత్య చేయించేందుకు రూ.10 లక్షల సుఫారీఇచ్చి కుట్ర పన్నిన అత్తతో పాటు మరో నలుగురిని కాటారం పోలీసులు శుక్ర వారం అరెస్ట్ చేశారు.జయశంకర్ భూపాపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ- గుమ్మళ్లపల్లి మార్గంలో ఈ నెల 23న ప్రైవేట్ కళాశాల నిర్వాహకుడు చిగురు గణేశ్‌పై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించారు. కాటారం సీఐ నాగార్జున రావు కథనం ప్రకారం.. గారెపల్లి గ్రామానికి చెందిన చింత రాజేశ్వరి కుమార్తె సంధ్యకు 2017లో ఒడిపిలవంచకు చెందిన చిగురు గణేశ్‌తో వివాహం జరిగింది. అదనపు కట్నం వివాదాల నేపథ్యంలో 2023 జూలై 31న భార్య సంధ్యను గణేశ్ హత్య చేశాడు.ఈ కేసులో గణేశ్ జైలుకు వెళ్లి, ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. దీంతో అల్లుడిపై ప్రతీకారం తీర్చుకోవాలని రాజేశ్వరి నిర్ణయించుకుంది. కరీంనగర్‌లో నివసిస్తున్న ధరంసోత్ రవీందర్ నాయక్‌ను సంప్రదించి రూ.10 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని, అడ్వాన్స్‌గా రూ.లక్షతో పాటు గణేశ్ ఫొటోను ఇచ్చింది. అనంతరం రవీందర్ నాయక్ మరో ముగ్గురిని కలుపుకుని శుక్రవారం ఒడిపిలవంచలో రెక్కీ నిర్వహించారు. మరుసటి రోజు కారుచెడి పోయినట్లు నమ్మించి గణేశ్‌ను సహాయం కోరగా, అతడు కారు తోస్తుండగా నాగార్జున్ కత్తితో దాడి చేశాడు.గణేశ్ కేకలు వేయడంతో రైతులు రావడాన్నిగమనించి నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. మిగిలిన డబ్బుల కోసం ఈ నెల 26న రాజేశ్వరి ఇంటి వద్ద నిందితులు చర్చిస్తుండగా సమా చారం అందుకున్న సీఐ నాగార్జున రావు, ఎస్సై శ్రీనివాస్, ఎస్సై-2 మహేశ్, నరేశ్ దాడి చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. విచారణలో సుపారీ తీసుకొని హత్యాయత్నం చేసినట్లుగా నిందితులు అంగీకరించడంతో ప్రధాన నిందితురాలు రాజేశ్వరితో పాటు ధరంసోత్ రవీందర్ నాయక్, దామోదర్, నాగార్జున్, ప్రశాంత్‌ను కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించినట్లు వారు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని డీఎస్పీ సూర్య నారాయణ అభినందిం చారు.

# అక్కా, చెల్లెమ్మల జీవితాలతో చంద్రబాబు చెలగాటం

- వైసీపీ అధినేత వైఎస్ జగన్



**టీ మీడియా ,జూన్ 27 ,అమరావతి :** గవర్నమెంట్ స్కూళ్లలో మధ్యాహ్న భోజనం వండుతున్న దాదాపు 85 వేల మంది అక్కాచెల్లెమ్మల జీవితాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు చెలగాటం ఆడుతున్నారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. దాదాపు 20 ఏళ్లకు పైబడి పనిచేస్తున్నవారు వీరిలో చాలామంది ఉన్నారని, ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో తన పార్టీవారి పొట్టలు నింపుతూ అక్కచెల్లెమ్మలను మాత్రం రోడ్డున పడేసే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా ఇప్పుడు వారికి ఇవ్వాల్సిన జీతాలు గత రెండు నెలలుగా బకాయిపెట్టారని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో మధ్యాహ్న భోజనం కార్మికులకు రూ.వేయి ఉండే జీతాన్ని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.3 వేల వరకు పెంచామని జగన్ తెలిపారు. ఎన్నికల తర్వాత అధికారంలోకి వస్తే మరింత మేలు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇప్పుడు స్మార్ట్ కిచెన్స్ పేరుతో వారిని తొలగించి వారి జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని విమర్శించారు. మధ్యాహ్న భోజన కార్మికుల తరపున పోరాడుతామని, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే బకాయిపెట్టిన వారి జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట మేరకు వారి జీతాలను కూడా పెంచాలని అన్నారు.




# ఏపీఎండీసీ సంస్థను కాపాడుకుందాం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు నరసింగరావు

**టీ మీడియా ,జూన్ 27 ,రైల్వే కోడూరు:** రైల్వే కోడూరు నియోజకవర్గ సీఐటీయూ జనరల్ బాడీ సమావేశం శనివారం రేకులకుంట వెంకటేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ నరసింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కందారపు మురళి, జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ జయచంద్ర, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సుబ్రహ్మణ్యం, రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కామ్రేడ్ సీహెచ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ నరసింగరావు మాట్లాడుతూ, రైల్వే కోడూరు నియోజకవర్గానికి వెన్నెముకైన ఏపీఎండీసీ మంగంపేట బేరైటీస్ గనులను, ప్రభుత్వ రంగ సంస్థను కాపాడుకోవడం అత్యవసరమని అన్నారు. బల్క్ టెండర్ పేరుతో సి డ డి గ్రేడ్ బేరైటీస్ ఖనిజాన్ని మార్కెట్ ధర కంటే తక్కువకు ప్రైవేట్ కంపెనీకి అప్పగించడం వల్ల ఏపీఎండీసీకి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోందని విమర్శించారు.ఒక టన్ను బేరైటీస్ తవ్వకానికి సుమారు రూ.2,350 ఖర్చవుతుండగా, కేవలం రూ.1,180కే విక్రయించడం వల్ల సంస్థకు నెలకు దాదాపు రూ.20 కోట్ల నష్టం వస్తోందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థను ఉద్దేశపూర్వకంగా నష్టాల్లోకి నెట్టి నిర్వీర్యం చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపీఎండీసీపై ఆధారపడి సుమారు 20 వేల కార్మిక కుటుంబాలు జీవిస్తున్నాయని, సంస్థ మూతపడితే వారి జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని అన్నారు. నేరుగా విదేశాలకు బరైటీస్ రాయి, కాకుండా పౌడర్ మాత్రమే సరఫరా చేయాలన్నారు. సంస్థ అభివృద్ధికి, ఇల్లు భూములు ఇచ్చిన, పునరావాస బాదితుల సమస్యలు, ఔట్సోర్స్, కార్మికులు, రెగ్యులర్ చేయాలి. ప్రభుత్వం వెంటనే బల్క్ టెండర్‌ను రద్దు చేసి, గ్లోబల్ మార్కెట్ ధరలకు అనుగుణంగా ధర నిర్ణయించి సంస్థను రక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఏపీఎండీసీ పరిరక్షణ కోసం గ్రామాల్లో సంతకాల సేకరణ చేపట్టి పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేయాలని సమావేశంలో నిర్ణయించారు. అలాగే మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, మాజీ న్యాయమూర్తులతో కూడిన నిజనిర్ధారణ కమిటీ త్వరలో మంగంపేటను సందర్శిస్తుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, సమస్య పరిష్కారం కాకపోతే గనుల శాఖ మంత్రి, ముఖ్యమంత్రిని కూడా కలిసి న్యాయం కోరనున్నట్లు వెల్లడించారు.
సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కందారపు మురళి మాట్లాడుతూ, మంగంపేట బేరైటీస్ గనులను కాపాడే పోరాటం బల్క్ టెండర్ రద్దయ్యే వరకు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎన్ని ఒత్తిళ్లు, ప్రలోభాలు వచ్చినా ఉద్యమం ఆగదని, ఈ పోరాటంలో సీఐటీయూ ముందుండి నాయకత్వం వహిస్తుందని చెప్పారు. మంగంపేట మైనింగ్‌ను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జాన్ ప్రసాద్, కిరణ్, శ్రీలక్ష్మి, సుజాత, శిరీష, రాధా, రోజా, పద్మ, పెంచలయ్య, వసంత, గంగాదేవి, ఆనంద్, నరసింహా, గంగాధర్, ముత్యాల శ్రీను, రాజశేఖర్, రంగారెడ్డి, సోనీ, జ్యోతి,సుధామణి, పి.వీరమణ, ఏ రోజా, ప్రసన్న, నరసింహా, గోపాలు, తదితరులు పాల్గొన్నారులి . కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యారంగానికి సర్కారు పెద్దపీట

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- గురుకుల కళాశాల పనులకు శంకుస్థాపన



**టీ మీడియా ,జూన్ 27 ,ఖమ్మం రూరల్ :**లి రాష్ట్రంలో విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగర పరిధిలోని దానవాయిగూడెం బాలికల జూనియర్ కళాశాలలో రూ.2.25 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, మరమత్తుల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వ గురుకులాల్లో చదువుకునే పేద కుటుంబాల విద్యార్థులకు అత్యుత్తమ బోధనతో పాటు అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సాధారణంగా పరిపాలనా అనుమతులు వచ్చినా పనులు ప్రారంభం కావడానికి, పూర్తి కావడానికి ఏళ్ల సమయం పడుతుందని.. కానీ, ఈ కళాశాలలో అధికారులు, ప్రిన్సిపాల్ సమన్వయంతో పనులను వేగవంతం చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలను తమ సొంత ఇంటిలా భావించి అభివృద్ధికి శ్రమిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపుతో అండగా నిలిచాం... రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గురుకుల విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే విద్యార్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలను ఏకంగా 200 శాతం మేర పెంచి పేద తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని తగ్గించామన్నారు. విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుల్లో రాణించాలని, ఈ గురుకులాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. రాబోయే 15 రోజుల్లో కళాశాల ప్రాంగణం, క్రీడా మైదానాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అదనపు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

### చెక్‌డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన

అనంతరం ఖమ్మం రూరల్ మండలం గోళ్లపాడు, తీర్థాల గ్రామాల సమీపంలోని ఊటవాగు తండా వద్ద రూ.6.75 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న చెక్ డామ్ పనులకు మంత్రి పొంగులేటి భూమిపూజ చేశారు. ఈ ప్రాంత రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ ఈఈ బషీర్, కళాశాల ప్రిన్సిపాల్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ రైతులు రాష్ట్రానికి ఆదర్శం

- సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం



**టీ మీడియా ,జూన్ 27 ,మార్కాపురం :** వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు వృథా కావని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2027లోగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నిర్వాసితులకు అందరికంటే మెరుగైన జీవితం కల్పిస్తామన్న సీఎం, పునరావాసం కింద రైతులకు రూ.300 కోట్లు అందించారు. మార్కాపురం జిల్లా పర్యటనలో భాగంగా వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులను పరిశీలించిన అనంతరం నిర్వాసితులు, లబ్ధిదారులతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

### మార్కాపురం జిల్లాలో రూ.లక్ష కోట్లు ఖర్చు

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, “మార్కాపురం అంటే కరవు ప్రాంతం. మార్కాపురం ప్రాంతానికి కృష్ణా జలాలు వస్తాయని ఎవరూ ఊహించలేదు. ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని ఎన్టీఆర్ ఆలోచించారు. వెలిగొండ ప్రాజెక్టు వస్తే బాగుంటుందని ఎన్టీఆర్ ఆలోచించారు. నేను ఎప్పుడు ఇక్కడకు వచ్చినా వెలిగొండ గురించే అడిగేవారు. 1996 మార్చిలో నేను వెలిగొండకు పునాది వేశా. పునరావాసం కింద రైతులకు రూ.300 కోట్లు ఇస్తున్నాం.వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వొచ్చు. సుంకేశుల గ్యాప్ పనులను 1998లోనే ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కూడా మాలాగే చేసుంటే పరిస్థితి మరోలా ఉండేది. మార్కాపురం జిల్లాలో పండ్ల తోటలు బాగా రావాలి. ఈ జిల్లాలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నాం. రామాయపట్నంలో పోర్టు వస్తుంది, ఎగుమతులు పెరుగుతాయి. రాజధాని కోసం రైతులు ముందుకొచ్చి భూములు ఇచ్చారు. అమరావతిపై కేంద్రం చట్టం చేసినా మళ్లీ మావిగన్ అంటున్నారు. రాష్ట్రానికి రాజధాని లేకుంటే అందరూ చిన్నచూపు చూస్తారు. అభివృద్ధి కావాలంటే స్థిరమైన ప్రభుత్వం ఉండాలి. స్థిరమైన ప్రభుత్వం ఉంది కనుకే గుజరాత్ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. మా ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పనులు చేస్తోంది.వెలిగొండ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన వారి త్యాగాలు వృథా పోవు. 2,350 మంది నిర్వాసితుల కుటుంబాలకు పరిహారం ఇస్తున్నాం. గతంలో ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లా ఇచ్చాం. వెలిగొండ నుంచి 1,650 గ్రామాలకు నీళ్లు వెళ్తాయి. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చు. ఇన్ని పనులు చేస్తున్నప్పుడు మరో పార్టీ గురించి ఆలోచించకూడదు. మేం వచ్చాకే మార్కాపురం ప్రాంతం అభివృద్ధి చెందింది. గంగా, కావేరీ నదులు కలవాలి. దేశంలో ఒకే కరెంట్ గ్రిడ్ ఉన్న ఏకైక దేశం భారత్” అని చంద్రబాబు తెలిపారు.

# వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ఎఫెక్ట్?!

- రాష్ట్రంలో తగ్గిన సాగు విస్తీర్ణం



**టి-మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో :** ఎల్?నినో పరిస్థితులు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 1.32 కోట్ల ఎకరాల సాగుకు అనువైన భూమి ఉండగా, ఇప్పటివరకు రైతులు కేవలం 14.78 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారని వ్యవసాయ శాఖ ప్రకటించింది. దీనికి భిన్నంగా గత ఏడాది ఇదే సమయానికి 28.38 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వర్షపాతం లోపం కారణంగా ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం సుమారు 13.60 లక్షల ఎకరాలు తక్కువగా ఉందని ప్రభుత్వ నివేదిక పేర్కొంది.

### ప్రభుత్వానికి వ్యవసాయశాఖ నివేదిక

నైరుతి రుతుపవనాల కదలిక సరిగ్గా లేకపోవడం వల్ల వర్షపాత లోపం ఏర్పడింది. ఎల్ నినో ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం తగ్గింది. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం ఈ సీజన్‌లో వరి సాగు లక్ష్యం 62.47 లక్షల ఎకరాలు కాగా, ఇప్పటివరకు కేవలం 30,243 ఎకరాల్లోనే నాట్లు పూర్తయ్యాయి. ఇతర పంటల వివరాలు ఇలా ఉన్నాయి. పత్తి 48.93 లక్షల ఎకరాలకు ఇప్పటివరకు 12.60 లక్షల ఎకరాలు సాగు చేయగా, మొక్కజొన్న 5.21 లక్షల ఎకరాలకు 30,932 ఎకరాలు సాగు చేశారు. కందులు 6.69 లక్షల ఎకరాలకు 55,500ల ఎకరాలు, సోయాబీన్? 4.20 లక్షల ఎకరాలకు 24 వేల 666 ఎకరాలలో సాగు చేశారు. జొన్నలు 3,992 ఎకరాలు సాగు చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో వర్షపాత లోపం కనిపించగా 13 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా రంగారెడ్డి, నల్గొండ, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. రుతుపవనాల సీజన్ ప్రస్తుత పరిస్థితికి సంబంధించి వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

### రాష్ట్రంలో వర్షపాతం లోటు

ఈ సీజన్‌లో ఇప్పటివరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 101.3 మి.మీ కాగా 84.6 మి.మీ వర్షపాతం నమోదైంది. దీనివల్ల 16.5 శాతం లోటు ఏర్పడింది. సిద్దిపేట, హన్మకొండ జిల్లాలు గణనీయమైన వర్షపాత లోటును ఎదుర్కొంటుండగా, ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, మెదక్, వరంగల్, మహబూబాబాద్, జనగాం, మేడ్చల్, జోగులాంబ గద్వాల్, యాదాద్రి వంటి జిల్లాలు పాక్షిక వర్షపాత లోటును ఎదుర్కొంటున్నాయి.

### రేపు రాష్ట్ర వ్యాప్తంగా కురిసే అవకాశం

రేపు ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్?గిరి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు ఐఎమ్?డీ ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది.

# వరదలను ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సన్నద్ధతపై జిల్లా అధికారులతో సమీక్ష



**టీ మీడియా ,జూన్ 27 ,పాల్వంచ**

గోదావరి నదిలో వరదల నేపథ్యంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి గోదావరి వరదల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టర్ అంకిత్ వరదల సన్నద్ధతలోలి భాగంగా జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలను మంత్రికి వివరించారు. జిల్లా స్థాయిలో డిస్ట్రిక్ట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ ఏడాది నుంచి మండల స్థాయిలో తహసీల్దార్ కార్యాలయాల్లో మండల ఎమర్జెన్సీ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో వరదల సమయంలో చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను గుర్తించి, వైద్యం, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, ఇరిగేషన్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా ఆదేశాలు జారీ చేసి, క్విక్ రెస్పాన్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూలి గోదావరి వరదల సమయంలో ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, రెవెన్యూ, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖలతో సమన్వయంగా సహాయక చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూరాష్ట్రంలో ఎలినోవో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో వరదల అనంతరం అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని, వైద్యశాఖ అధికారులు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. భద్రాచలం పట్టణంలో గోదావరి నీరు చేరకుండా, వర్షపు నీరు వేగంగా నదిలోకి వెళ్లేలా పంపింగ్ మోటార్లను సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు వ్యవసాయ అధికారులు రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. గిరిజన రైతులు ఉద్యానవన పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పించాలని, ఎరువులు, ముఖ్యంగా యూరియా వినియోగంపై శాస్త్రీయ అవగాహన కల్పించాలని సూచించారు.వనమహోత్సవంలో భాగంగా జాతీయ రహదారుల వెంట విస్తృతంగా మొక్కలు నాటాలని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లాలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు, పుష్కరాల ఏర్పాట్లు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి భద్రాచలం--కూనవరం రహదారిపై చేపడుతున్న కరకట్ట నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. మూడు సంవత్సరాలుగా పనులు పూర్తికాకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సారపాక జాతీయ రహదారిపై ఐటీసీ ఈస్ట్ గేట్ సమీపంలో గోదావరి వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రాంతంలో జాతీయ రహదారి ఎత్తును పెంచేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి చర్యలు చేపట్టాలని జాతీయ రహదారుల శాఖ అధికారులను ఆదేశించారు.భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ వరదల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వరదలకు ముందు, వరదల సమయంలో, అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర సన్నద్ధతతో ఉండాలని, వర్షపాతం, వరద పరిస్థితులపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని కోరారు.పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గోదావరి వరదల సమయంలో బూర్గంపాడు, అశ్వాపురం ప్రాంతాలు అధికంగా ప్రభావితమవుతాయని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. వరదల సన్నద్ధతలో పరిశ్రమల సహకారాన్ని కూడా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఐటిడిఏ పి ఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు,వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పోలీసు, ఇరిగేషన్, వైద్య, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, అటవీ, అగ్నిమాపక, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అదానీపై ఉన్న లంచం కేసు కొట్టివేయడానికి అమెరికా కోర్టు నిరాకరణ

**టి-మీడియా, జూలై 27,ఢిల్లీ బ్యూరో:**



భారతీయ వ్యాపార దిగ్గజం గౌతమ్ అదానీపై నమోదైన హై-ప్రొఫైల్ లంచం కేసులో అమెరికా కోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. అదానీతో పాటు ఇతర నిందితులపై ఉన్న క్రిమినల్ ఆరోపణలను తక్షణమే కొట్టివేయడానికి అమెరికా ఫెడరల్ జడ్జి అంగీకరించలేదు. అసలు ఈ కేసును ఎందుకు ఉపసంహరించుకోవాలని అనుకుంటున్నారో మరింత స్పష్టమైన, వివరణాత్మకమైన నివేదికను సమర్పించాల్సిందిగా అమెరికా న్యాయ శాఖను కోర్టు ఆదేశించింది.

### జులై 13 లోగా నివేదిక ఇవ్వాలని జడ్జి ఆదేశం

బ్రూక్లిన్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి నికోలస్ గరాఫిస్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కేసును ఉపసంహరించుకోవాలంటూ మే 18న జస్టిస్ డిపార్ట్‌మెంట్ దాఖలు చేసిన పిటిషన్ చాలా క్లుప్తంగా ఉందని, అందులో ఎలాంటి బలమైన కారణాలు లేవంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. కేసును ఎందుకు డ్రాప్ చేయాలనుకుంటున్నారో సరైన ఆధారాలు, కారణాలతో కూడిన సమగ్ర నివేదికను జులై 13 లోగా కోర్టుకు సమర్పించాలని ప్రాసిక్యూటర్లను న్యాయమూర్తి ఆదేశించారు.

అసలు ఏంటా వివాదం?

భారత్‌లో భారీ సౌర విద్యుత్ ప్రాజెక్టుల ఆమోదం కోసం ప్రభుత్వ అధికారులకు వందల మిలియన్ డాలర్ల లంచాలు ఇవ్వడానికి ప్రయత్నించారని, అలాగే అమెరికా ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టించారని గౌతమ్ అదానీ, ఆయన మేనల్లుడు సాగర్ అదానీపై 2024లో అమెరికాలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. అయితే ఈ ఆరోపణలన్నింటినీ అదానీ గ్రూప్ మొదటి నుంచీ తీవ్రంగా ఖండిస్తూనే ఉంది.

ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ కేసుపై మరింత సమయం, వనరులను కేటాయించలేమని పేర్కొంటూ కేసును పూర్తిగా ఉపసంహరించుకోవాలని జస్టిస్ డిపార్ట్‌మెంట్ భావించింది. జూన్ 24న అదానీ తరపు న్యాయవాదులు కూడా ఈ కేసు అమెరికా అధికార పరిధిలోకి రాదని, లంచం ఇచ్చినట్లు నిరూపించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును అధికారికంగా కొట్టివేయాలని కోర్టును కోరారు. అయితే దీనిపై తుది నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం నుంచి పూర్తి వివరణ కావాలని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

### సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ అంగీకారం

ఈ క్రిమినల్ కేసు ప్రక్రియ ఇలా ఉండగా, దీనికి సమాంతరంగా నడుస్తున్న సివిల్ వివాదాల పరిష్కారానికి అదానీ గ్రూప్ అంగీకరించింది. ఇందులో భాగంగా గౌతమ్ అదానీ 6 మిలియన్ డాలర్లు, సాగర్ అదానీ 12 మిలియన్ డాలర్ల మేర సివిల్ సెటిల్‌మెంట్ కింద చెల్లించే ప్రతిపాదనలు కోర్టు అనుమతి కోసం వేచి ఉన్నాయి. ఇవి కాకుండా, ఇరాన్ నుంచి ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఎల్పీజీ) దిగుమతులకు సంబంధించి అమెరికా ఆంక్షలను ఉల్లంఘించారనే ఆరోపణల పరిష్కారానికి గాను అదానీ ఎంటర్‌ప్రైజెస్ అమెరికా ట్రెజరీకి 275 మిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించింది.



# తెలంగాణకు భారీ వర్షసూచన..

### ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్.. లేటెస్ట్ అప్డేట్ ఇదే..

**టి-మీడియా, జూలై 27, హైదరాబాద్ బ్యూరో :**

వర్షాలపై తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రానికి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని అంచనా వేసింది. ఇక హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వచ్చే ఏడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని హెచ్చరించింది. జూన్ 27వ తేదీ నుంచి జులై 2 వరకు భారీ వర్షసూచన జారీ చేసింది. గంటలకు 30 నుకంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. ద్రోణితో పాటు నైరుతి రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో.. వీటి ప్రభావంతో వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణశాఖ సూచించింది.

**ఈ జిల్లాలకు భారీ వర్షసూచన**

నేడు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేశారు. ఇక హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ సహా మిగిలిన జిల్లాల్లో మోస్తరు వర్షాలకు ఛాన్స్ ఉందని తెలిపారు. జూన్ 29 వరకు రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల,, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలకు పడతాయని హెచ్చరించారు. జూన్ 30 నుంచి జూలై 1 వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలుకు ఛాన్స్ ఉందని ఐఎండీ అంచనా వేసింది.

**ఏపీలోని ఈ జిల్లాల్లో వర్షాలు**

అటు ద్రోణి ప్రభావంతో ఏపీలో కూడా వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో వానలు కురుస్తుండగా.. శనివారం కూడా పలుచోట్ల వర్షాలు కురవనున్నాయి. పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికలు కూడా అమరావతి వాతావరణ కేంద్రం జారీ చేసింది. ఉత్తరాంధ్ర, కోనసీమ, నెల్లూరులో పిడుగులతో కూడిన వానలు పడతాయని తెలిపింది. ఇక జూన్ 28వ తేదీన గోదావరి, కృష్ణా జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే అన్ని జిల్లాల్లో వానలు పడుతున్నాయి. రాబోయే రోజుల్లో వర్షాలు మరింత పెరుగుతాయని వాతావరణశాఖ చెబుతోంది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.